# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.<u>01.09.2025.</u>**

## <u>దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా చేయబోవు ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు.</u>

ఈ రోజు ది.**<u>01.09.2025</u>** తేదిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ. ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఏ.ఎస్.గారు, మున్సిపల్ కమీషనర్ శ్రీ ధ్యాన్ చంద్ ఐ.ఏ.ఎస్.గారు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ఈ.ఓ .శ్రీ సినానాయక్ గారు ఇతర శాఖల ఉన్నతాదికారులతో కలిసి నడుచుకుంటూ హోల్డింగ్ ఏరియాలను, వినాయక టెంపుల్ వద్ద నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్లను, టోల్ గేట్, కల్యాణ కట్ట ప్రదేశాలను పరిశీలించడం జరిగింది.

ఈ నేపధ్యంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబోవు భద్రతా ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలోఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ. ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఏ.ఎస్.గారు, మున్సిపల్ కమీషనర్ శ్రీ ధ్యాన్ చంద్ ఐ.ఏ.ఎస్.గారు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ఈ.ఓ. శ్రీ సినానాయక్ గారు, పశ్చిమ జోన్ ఇన్ ఛార్జ్ డి.సి.పి. శ్రీ జి.రామకృష్ణ గారు, ఇతర శాఖల ఉన్నతాది కారులు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

*  *  *